జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 27 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 4

## కోటమ్మ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సీతక్క



**ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** మండలంలోని నర్సాపురం గ్రామంలో ఉన్న శ్రీశ్రీశ్రీ కోటమ్మ ఆలయంలో శుక్రవారం పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వెళ్లే రహదారిని మంజూరు చేయాలని స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ తో పాటు గ్రామస్తులు మంత్రికి వినతి పత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే ఆలయానికి రహదారి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట స్థానిక సర్పంచ్ కుంజా వినోద్, కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరరావు, కుంజా సంతోష్, గుంటూరు సాయిరాం, మరీదు నాగు, బజ్జూరి నాగేశ్వరరావు, బజ్జూరి కృష్ణ, మీడియం నారాయణ, కుంజా వెంకట్, కూరం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపురెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ వార్షిక తనిఖీ




**అన్నపురెడ్డిపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీల్లో భాగంగా డీఎస్పీ అబ్దుల్ రహమాన్ గురువారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లోని కేసు రికార్డులు, అధికారిక దస్త్రాలు, వివిధ రిజిస్టర్లను సమగ్రంగా తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, రికార్డుల సంరక్షణ సక్రమంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు వివరాలు, విధి నిర్వహణ తీరును డీఎస్పీ పరిశీలించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచనలు చేశారు. తనిఖీ అనంతరం పోలీస్ స్టేషన్ పనితీరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీతో పాటు జూలూరుపాడు సీఐ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. అలాగే పోలీస్ స్టేషన్ ఎస్ ఐతో పాటు స్టేషన్ కు చెందిన సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉన్నతాధికారుల తనిఖీ పోలీస్ సిబ్బందికి ప్రోత్సాహకరంగా నిలిచినట్లు అధికారులు పేర్కొన్నారు.



## భద్రాచలం తెప్పోత్సవ ఘాట్ వద్ద ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్, నది హారతి

**- కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి:** ఏరు రివర్ ద ఫెస్టివల్ లో భాగంగా నేడు (శనివారం) సాయంత్రం 4 గంటల నుండి భద్రాచలం తెప్పోత్సవ ఘాట్ వద్ద ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమం, నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. నది హారతి, తెప్పోత్సవం కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ భద్రాచలం గోదావరి నది ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 230 మంది లోకల్ యువత పాల్గొనే ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ (ఒకేసారి నృత్యం) ప్రధాన ఆకర్షణగా ఉంటుందన్నారు, యువత సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, నదుల పట్ల అవగాహనను పెంపొందించే విధంగా ఈ ప్రదర్శనలు రూపొందించబడ్డాయని తెలిపారు. ఫ్లాష్ మోబ్ పెర్ఫార్మెన్స్ అనంతరం నది హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నదుల సంరక్షణ, ప్రాధాన్యతపై ప్రజల్లో చైతన్యం కలిగించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ వివరించారు.

## భద్రాద్రి రామయ్య నిజరూప దర్శనం

**- రామావతారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య**

**- భక్తులతో కిటకిటలాడిన రామాలయం**



**భద్రాచలం, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవ స్థానంలో జరుగుతున్న ముక్కోటి ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాల్లో భాగంగా శుక్రవారం నిజరూ పంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారు దర్శనమిచ్చారు. ఈ సంద ర్భంగా స్వామివారిని భక్తుల శ్రీరామనామస్మరణల నడుమ ప్రత్యేక పల్లకీలో ఉంచి వేదపండితుల మం త్రోచ్ఛరణలు, మేళతాళాలు, మహిళల కోలాటాల నడుమ మిథిలా స్టేడియంలో ప్రత్యేకంగా అలంక రించిన వేదికపైకి తీసుకొచ్చి కొలువుదీర్చారు. ఈ సందర్భంగా భక్తులు నిజరూపంలో

మిగతా 2 లో...

## ఎన్ఆర్ఐ దాతృత్వం...
## సొంతూరు పై మమకారం

**- ఆసుపత్రికి ఎన్ఆర్ఐ ఎనిమిది లక్షల విరాళం**

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం. వెంకట రావు**



**చర్ల, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం సత్యనారాయణ పురం గ్రామంలో ఉన్న పిహెచ్ సి కి సొంత ఊరు పై ఉన్న మమకారం తో రెండున్నర దశాబ్దాలుగా అమెరికా లో ఉంటున్న అల్లూరి. శ్రీనివాస రాజు కుటుంబం ఎనిమిది లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఆసుపత్రి లో కావలసిన సామాగ్రి కీ ఐదు లక్షలు, ఆసుపత్రి అభివృద్ధి కోసం

మిగతా 2 లో...

# వసతుల లేమితో సామాన్య భక్తుల ఇక్కట్లు

- ప్రయివేటు లాడ్జీల నిర్వాహకులు మా లాడ్జిలు, మా ధరలు, అంతా మా ఇష్టం?
- ఒక్కొక్క రూముకు, 5వేల నుంచి, 6000 వసూలు చేస్తున్న వైనం
- ఆన్‌లైన్‌లో ప్రయివేటు గదులు పెట్టక పోవడంతో లాడ్జీ నిర్వాహకులు అడ్డగోలు రేట్లు
- సిబ్బంది, ప్రముఖులకే వసతి గదులు, కాటేజీలు

**భద్రాచలం, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి :** భద్రాచలంలో నిర్వహిస్తున్న ముక్కోటి ఏకాదశి అద్యయనోత్సవాల్లో భక్తులకు వసతి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. ముక్కోటి ఏర్పాట్లపై కలెక్టర్ ఎన్నిసార్లు సమీక్షలు నిర్వహించినా తీరా సమయానికి భక్తుల వసతికి కరకట్ట, మిథిలా స్టేడియం పరిసరాలే భక్తులకు దిక్కవుతున్నాయి. భద్రాచలం ఏజెన్సీలో ప్రకృతి అందాల వీక్షణకు పర్యాటకులు వస్తున్నారు. కానీ, సరిపడా వసతులు లేక వారు ఇబ్బందులు పడుతున్నా రు. ఉత్సవాల సమయంలో భద్రాచలంలోని వసతి గదులు ముప్పావు భాగం విధుల కోసం వచ్చే సిబ్బందికే సరిపోతా యి. కాటేజీలు దాతలకు, వీఐపీలకే పరిమితం. దీంతో రెండు. రోజుల వసతి కోసం ప్రైవేటు లో రూ.5 వేల నుంచి రూ. 10 వేల వరకు వెచ్చించలేని సామాన్య భక్తులు గోదావరి ఇసుక తిన్నెలు, కరకట్ట ప్రాంతాల్లో సేద తీరుతున్నారు. అలాగే ప్రయివేటు లాడ్జీల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. లాడ్జీల్లో అద్దె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఒక్కొక్క రూముకు, 5వేల నుంచి, 6000 వసూలు చేస్తుండటంతో రామ భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరుస సెలవ రోజులు రావడంతో, భద్రాచలంలో రద్దీ పెరుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రాచలంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో భక్తులు మరియు, టూరిస్టులపై దోపిడీ జరగకుండా, అధిక రెట్లు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని, రామభక్తులు, స్థానికులు కోరుకుంటున్నారు.

## ఎన్ఆర్ఐ దాతృత్వం...





(మొదటి పేజీ తరువాయి...)

మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. సత్యనారాయణ పురం పీహెచసీ లో జరిగిన వితరణ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భగా ఎమ్యెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ దేశం కాని దేశంలో ఉంటూ సొంత ఊరి పై ఉన్న మమకారం తో ఎనిమిది లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చిన శ్రీనివాస రాజు కుటుంబ సభ్యుల ఔదార్యంను ప్రశంసించారు .ఏజెన్సీ ప్రాంతంలో ఇటువంటి దాతృత్వం కలిగిన వారు ఉండటం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఇతర దేశాల్లో ఉన్న వారు మన ఊరు. మన బడి, మన ఆసుపత్రికి తోచినంత ఆర్థిక సహాయం చేయాలని కోరారు.పుట్టిన గడ్డపై ఉన్న అభిమానం తో ముందుకు వచ్చి విరాళం అందించిన అల్లూరి. శ్రీనివాస రాజుకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.

## భద్రాద్రి రామయ్య నిజరూప దర్శనం



(మొదటి పేజీ తరువాయి...)



ఉన్న రామయ్యను దర్శించుకుని పులకించిపోయారు. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని, అదే శాశ్వతమైనదని శ్రీరాముడు లోకానికి చాటి చెప్పాడని, పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండా లో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాద పురుషోత్తముడు, ధర్మ స్వరూపుడు రాముడేనని ఆలయ అర్చకులు, పండితులు రామావతార విశిష్టతను వివరించారు. నిజరూప దర్శనంలో స్వామి వారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులతో రామాలయం నిండిపోయింది. క్యూలైన్లన్నీ భక్తులతో కిక్కిరిసాయి. అలాగే మిథిలా స్టేడియంలో సైతం భక్తులు పోటేత్తారు.

**నేడు బలరామావతారంలో దర్శనం..** అధ్యయనోత్సవాలలో భాగంగా స్వామి వారు శనివారం బలరామావతారం లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీహరికి శయనమైన ఆదిశేషుని అంశతో జన్మించి.. కృషితో నాస్తి దుర్భిక్షం అన్నానుడికి ప్రతీకగా నాగలిని ఆయుధంగా ధరించి శ్రీకృష్ణుడికి అన్నగా నిలిచి, ఆయనకు ధర్మ స్థాపనలో సహకరిం చిన అవతారం శ్రీ బలరామావతారం. సంకర్షణునిగా పిలవబడే బలరాముడు ప్రలంబాసురడనే రాక్షసుని సం హరించాడు. ఈ అవతారాన్ని దర్శించిన వారకి మాందిగూళికా గ్రహాల బాధలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు.

## ఘనంగా కిన్నెరసానిలో గిరిజన గురుకుల స్వర్ణోత్సవ ర్యాలీ

- నినాదాలతో మారుమోగిన డ్యాం ప్రాంతం.
- 28న వేడుకలకు సర్వం సిద్ధం.



**పాల్వంచ(టౌన్),డిసెంబర్ 26(ప్రజా జ్యోతి):** తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాల,కిన్నెరసాని డ్యాం సైట్‌లో నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకల నేపథ్యంలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు.పాఠశాల గేట్ నుంచి రాజపురం వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు,పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు."జై గురుకులం", "స్వర్ణోత్సవ వేడుకలు విజయవంతం కావాలి"అంటూ నినాదాలు చేస్తూ డ్యాం సైట్ ప్రాంతాన్ని మారుమోగించారు.ర్యాలీకి స్థానిక సర్పంచ్ వజ్జా రామకృష్ణ జెండా ఊపి ప్రారంభం చేశారు.ఈ నెల 28న జరిగే స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ చక్రవర్తి నేతృత్వం వహించారు.పాఠశాల అభివృద్ధి,గురుకుల విద్య గొప్పతనాన్ని చాటేలా ఈ ర్యాలీ నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకల విజయార్థం 100 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తేజావత్ హరిలాల్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.పూర్వ ఉపాధ్యాయులు యస్‌కే ఖాదర్,రమేష్ రెడ్డీ,శ్రీనివాస్ కుమార్,ధారావత్ తావురియా,గొంది వెంకటేశ్వర్లు, పడిగా సత్యనారాయణ,రమేష్‌రాథోడ్,హాతిరం,వాసం రామకృష్ణదొర తదితరులు ఈ సత్కార కార్యక్రమంలో పాల్గొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధితో పాటు పూర్వ ఉపాధ్యాయులను సన్మానించడం గర్వకారణమని,తమ సేవా కాలంలో స్వర్ణోత్సవ వేడుకలు జరగడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు.

**కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ వితరణ:** ఈ కార్యక్రమంలో భాగంగా కెనరా బ్యాంక్ పాల్వంచ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలకు వాటర్ ప్లాంట్‌ను అందజేశారు.ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమంలో రవి రాథోడ్,నజీర్, ఈరులాల్, కుంజా రాజేష్,భీముడు,హతీరాం,వజ్జా శివ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిపిఐ వందేళ్ళ వేడుకలు

- పేదలకు అండగా ఉండేది కమ్యూనిస్టు పార్టీనే
- సిపిఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్



**ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** భారత కమ్యూనిస్టు పార్టీ 101 వ ఆవిర్భావ వేడుకలు శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకలలో స్థానిక ఉప సర్పంచ్ పువ్వాల లాలి తారావు జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి నరాటి రమేష్ పాల్గొని మాట్లాడారు. భారత కమ్యునిస్టు పార్టీ సీపీఐ నేటికి 100 వ సంతాలు పూర్తి చేసుకుని 101 వ వసంతం లోకి అడుగు పెదుతుందన్నారు. ,1925 డిసెంబర్ 26 న కాన్పూర్ లో ఆవిర్భవించిన సీపీఐ పురిటిలోనే ఎన్నో నిర్బంధాలు,నిషేధాలు,కుట్ర కేసులు ఎదుర్కొందన్నారు.,దేశ సమైక్యత సమగ్రత పరిరక్షణకు ఎందరో కామ్రేడ్లు తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారందరి త్యాగ ఫలితమే కమ్యునిస్టు పార్టీ ఎటువంటి అధికారం లేకపొయినా దేశంలో పీడితుల పక్షాన నిలబడి అలుపెరుగని పోరాట పటిమ తో ముందుకు దూసుకు పోతుందని తెలిపారు. నేటి వర్తమాన రాజకీయ పరిస్థితుల్లో ఆర్థిక అరాచక శక్తులు చట్టసభల్లో అడుగుపెట్టి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ పేదలను మరింత పేదలుగా ధనవంతుల మరింత ధనవంతులు గా తయారుచేస్తున్న తరుణంలో,ఎన్నో పార్టీలు అధికారం చెలాయించి పదేళ్లు అధికారానికి దూరమైతే కనుమరుగై పోయినా ఈ దేశంలో సబ్బండ వర్గాల ఆశాజ్యోతి గా నిలబడుతూన్న భారత కమ్యునిస్టు పార్టీ కి, సమున్నతంగా పార్టీ నీ జెండాను భవిష్యత్ తరాలకు అందించటానికి కృషి చేస్తున్న కామ్రేడ్స్ అందరికీ రెడ్ సెల్యూట్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు సభ్యులు వంకుడోత్ వీరు, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ జబ్బార్, ఏఐవై ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి, కందిమల్ల నాగరాజు, తాండ్ర సమ్మయ్య, హమాలీ మండల నాయకులు మిరియాల వెంకన్న, పసుపులేటి వెంకటేష్, లక్ష్మిపతి, సాయి, రావుల రమేష్, గొల్లగూడెం హమాలీ నాయకులు రాచురి రవీంద్ర, శేఖర్, రాజు, కేసుబోయిన వేంకన్న, నరేంద్ర, సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఘనంగా సీపిఐ శత వసంతాల ముగింపు వేడుకలు

- అమరవీరుల త్యాగాలు వృధా కానివ్వం
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం






**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 26, ప్రజా జ్యోతి**

ప్రజా ఉద్యమాలే సీపీఐకి ఆయుధమని, మనిషిని మనిషి దోపిడి చేయని సమసమాజ నిర్మాణంకోసం ఆవిర్భవించిన సిపిఐ నాటి నుంచి నేటివరకు ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుదూ ప్రశ్నించే తత్వాన్ని నేర్పిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు, సిపిఐ శత వసంతాల ఆవిర్భావ వార్షికోత్సవాల ముగింపు వేడుకలను పాల్వంచలోనీ చంద్ర రాజేశ్వరరావు భవన్ (సీపీఐ కార్యాలయం వద్ద) ఘనంగా నిర్వహించారు. కార్యలయం ఎదుట అరుణపతకని ఆవిష్కరించారు. అనంతరం ద్విచక్ర వాహన ర్యాలీ తో మండల పరిధిలోని పాండురంగపురం గ్రామంలో 100 సంవత్సరాల పైలాన్ వద్ద అరుణపతకని ఆవిష్కరించి ఏర్పాటు చేసిన సభల్లో విశ్వనాథం మాట్లడుతూ కార్మిక, కర్షక, ప్రజల కోసం, ప్రజా హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేసే సత్తాకమ్యూనిస్టలకే ఉందన్నారు ,దేశ స్వాతంత్ర్య కోసం, పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర ఉద్యమాలతో ప్రజా చైతన్యాన్ని రగిలించిన పార్టీ సిపిఐ ఎన్నో త్యాగాలు చేస్తూ బ్రిటీష్ కాలం నుండి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలకు, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు ఏర్పడిందని స్పష్టం చేశారు. అప్పటి రజాకార్ల, భూస్వాముల, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసి దొరలను, దేశ్‌ముఖ్‌లను తరిమికొట్టి లక్షలాది ఎకరాల భూమిని పంచి బాంచన్ దొర నీకాల్మోకుత అని బతికే బడుగు బలహీన జీవులు బందూకులు పట్టించి గెరిల్లా రైతాంగ పోరాటం నడిపించిన చరిత్ర సీపీఐదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజా హక్కుల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమిస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. 100 ఏండ్ల సుధీర్ఘ ప్రస్తానంలో సిపిఐ నిర్వహించిన పోరాటాలు, ఉద్యమాలతో ప్రజలకు, కార్మిక వర్గానికి అనేక హక్కులు, సౌకర్యాలు సాధించి పెట్టిట్టామని, ఎందరో అమర వీరులు నేలకొరిగారని, మరెందరో ప్రజలకోసం తమ జీవితాలను త్యాగం చేశారని వారి ఆశయాలను సాధించేందుకు పార్టీ శ్రేణులు అనునిత్యం శ్రమించాలని కోరారు. ఉద్యమాలు నిర్వహించి నిర్మాణపరంగా గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసే విషయంలో ప్రతి కార్యకర్త కృషిమరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు వరక అజిత్, బండి నాగేశ్వరరావు, గుండాల నాగరాజు, వీ పద్మజ, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు నిమ్మల రాంబాబు సీపీఐ, ప్రజాసంఘాలు నాయకులు శనగరపు శీను, డి చెన్నయ్య, నరహరి నాగేశ్వర రావు, ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యదర్శి ఉప్పుశెట్టి సునీల్, మన్నెం వెంకన్న కోరే కృష్ణ, కాసర్ల రామారావు, వల్లపు యాకయ్య, వేములపల్లి శేఖర్, గుండాల సుజన్, జకరయ్య, బిక్కులాల్, కొంగర అప్పారావు, వై.యస్ గిరి, గంగాపురి వెంకన్న, వగ్గల పద్మ, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కుర్రు రమేష్, చంచలపురి శ్రీను, కొమరయ్య, మోహన్, శ్రీను, లాసింగ్, బాలాజీ, చల్ల కృష్ణ, బుచ్చయ్య, పెద్ద వెంకటరామయ్య, తిరుపతియ్యా, బానోత్ రంజిత్, ఎస్కే కాసిం, అమృత రావు, ఎల్ చందులాల్, తేజావత్ విజయ్ కుమార్, భూక్యా రమేష్, సురేష్, రమేష్, హరి, శ్రీను, రమేష్, కృష్ణ, అల్లి వెంకటేశ్వర్లు, మోహన్, వీరు, సీపీఐ సర్పంచులు, ఉప్ప సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# రోషిరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండలం సారపాక కాంగ్రెస్ నేత యడమకంటి రోషిరెడ్డి అకాల మరణం చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,అకాల మరణం చెందడం చాలా బాధాకరమని అన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందజేత



**బూర్గంపహాడ్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** మండలంలోని సారపాకకు చెందిన వైష్ణవి మిల్క్కృష్ణమూర్తి చిన్న కుమారుడు సాయిఇటీవల శబరిమల యాత్ర ముగించుకుని తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండంతో శుక్రవారం మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి రూ.10వేలు,సారపాక సర్పంచ్ కిషోర్ నాయక్ రూ.10వేలు ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ రూ.5వేలు వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలోమండల పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పత్తి వెంకటేశ్వర రెడ్డి,నాయకులు తిరుపతి చంటి,కాటం వెంకట్రాంరెడ్డి,రహీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆవిర్భవానికి వందేళ్లు

- అమరవీరుల త్యాగ ఫలితం ఎర్రజెండా
- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు



**చర్ల, డిసెంబర్ 26: (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చర్ల మండల కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్నందుకు 101 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరు వెంకటేశ్వరరావు ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత గడ్డమీద సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ వందేళ్ల ప్రస్థానం ముగింపు ఉత్సవాలు జనవరి 18న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరగబోతోంది అని 40. కమ్యూనిస్టు దేశాల నుండి ప్రతినిధులు కూడా హాజరవుతా ఉన్నారని ఈ బహిరంగ సభను కూడా జయప్రదం చేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ఈ ఎర్రజెండా అని రక్త బిందువుల రంగులో మెరిసే విప్లవ సంకల్పం అది చెమటతో కార్మికుడి ఆయుధంగా రైతు గుండెల్లో న్యాయం కోసం నినదించిన ఆసియాస్వరం ఈ ఎర్రజెండా అని జైలు గోడలను తాకిన ధైర్యం సమానత్వం కోసం పోరాడిన జెండా ఎర్రజెండా అని భారత కమ్యూనిస్టు పార్టీకి చరిత్రకి వందేళ్ళ పోరాట వెలుగులు ప్రజల పక్షాన పోరాడి నిలిచిన భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన నిలిచి వారి శ్వాసగా శక్తిగా మారి నేటికీ పేదల పక్షాన నడుస్తున్న విప్లవ పయనం శతాబ్దం గడిచిన తగ్గని తపన తో ఇంకా ముందుకు సరికొత్త అరుణ కాంతులు వెదజల్లుతూ భారత కమ్యూనిస్టు పార్టీ అజేయంగా ఎర్రజెండాగా గర్వంగా ఎగురుతుందని అణచివేతకు వ్యతిరేకంగా సమాజ నిర్మాణ లక్ష్యంగా నూతన ఉత్సాహంతో అడుగులు వేస్తున్న ది ఎర్రజెండా అని అన్నారు. వందేళ్ళలో అనేక పోరాటాలు నిర్వహించి దేశ ప్రజల కోసం ఉద్యమాల పోరాటాలతో అనేక హక్కులను చట్టాలను సాధించిందని గ్రామ గ్రామాన ఇదే ఉత్సాహంతో ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు చేయడానికి ముందుకు వెళ్తామని ఆ పోరాటంలో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పది లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐ కుందని అన్నారు .కార్మిక చట్టాలు తీసుకురావటంలో సిపిఐ పాత్ర కీలకమైందని అన్నారు భద్రాచలం డివిజన్లో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు భూపారాటాలు నిర్వహించి ఆ భూములను పేదల పరం చేసిన ఘనత సిపిఐకే దక్కిందని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూక పోతయ్య సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు ఉపులూరి నాగరాజు కోడి రెక్కల రాజారావు కట్టం నాగేశ్వరరావు చర్ల మండల ఆర్గనైజర్ ఎస్ కే జాకీ ర్ హుస్సేన్ కొమరం రమేష్. తిరుపతి వెంకటేశ్వర్లు గణపతి. కాకర్ల అనసూర్య.. పయ్యావుల జయమ్మ. ఆంద్రూ వామన రావు. మడకం నానాజీ.లు. నరసింహారావు. సోది కన్నయ్య. తేజ రమణ తదితరులు పాల్గొన్నారు .చర్ల మండల వ్యాప్తంగా జరిగిన సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో వేడుకలు జరిగిన ప్రతి చోటా సిపిఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

# 228 వ బెటాలియన్ వైద్య శిబిరాలు






**చర్ల, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బస్తర్ జిల్లాలోని మారుమూల గ్రామాల్లో, సిఆర్పిఎఫ్ యొక్క 228 వ బెటాలియన్, బుధవారం , గురువారం ,శుక్రవారం కోరేగుట్ట, జీడిపల్లి -2 , జీడిపల్లి-1 ప్రదేశాలలో వైద్య శిబిరాలను నిర్వహించారు .ఈ వైద్య శిబిరాలు కమాండెంట్ శ్రీ లతీఫ్ కుమార్ సాహు మార్గదర్శకత్వంలో, డిప్యూటీ కమాండ్/సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సందీప్ వర్మ నేతృత్వంలో, సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కింద ఉచిత వైద్య పరీక్షలు, మలేరియా పరీక్ష చికిత్స, గర్భిణీ స్త్రీలకు వైద్య సహాయంతో పాటు ఐరన్ , కాల్షి యం మాత్రలు అందించారు .ఈ మూడు శిబిరాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి వృద్ధులు, పిల్లలు మహిళలతో సహా సుమారు 490 నుండి 500 మంది గ్రామస్తులు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందారు.ఈ ప్రదేశాలలో భద్రతతో పాటు వైద్య సహాయం అందించడం అనేది సమాజం పట్ల సిఆర్పిఎఫ్ యొక్క నిబద్ధత అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది అని దీని కోసం సిఆర్పిఎఫ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది అని అధికారులు తెలియచేసారు .

# వివాహిత అదృశ్యం.. ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు



**ములకలపల్లి, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** వివాహిత అదృశ్యమైన ఘటనపై శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యింది. స్థానిక ఎస్సై మధుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మొగరాలగుప్ప గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన కుర్సం జయలక్ష్మి భర్త కన్నయ్య తో కలసి మొగరాలగుప్ప లో నివాసముంటుంది. ఈ నెల 24వ తేదీ నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. ఈ మేరకు భర్త కన్నయ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. కన్నయ్య పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి

- బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల, డిసెంబర్ 26:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలంలో శుక్రవారం బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అనేక మాయ మాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల ఆత్మ గౌరవాని దెబ్బతీసింది అని రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని తెలిసి కూడా అసెంబ్లీలో బిల్లు తీర్మానాం చేసారు అని కోర్టు ఒప్పు కోలేదని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ పక్కన పెట్టారు అని పంచాయతీ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయలేదు కావున వచ్చే ఎంపీటీసీ , జెడ్ పీ టి సి ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్రంలో ప్రజలందరిని మోసం చేసారు అని ఏ వర్గానికి కూడా న్యాయం జరగటం లేదు అని ఉద్యోగులకు 5 డిఎ లు నూతన పిఆర్సీ మాట లేదు అని రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వడం లేదు అని రైతులకు రైతు బంధు రాలేదు అని యూరియా లేదు ఆసరా పెన్షన్ వారికి 4 వేలు లేవు కళ్యాణ్ లక్ష్మి తులం బంగారం లేదు కెసిఆర్ కిట్టు లేదు అమ్మాయి పుడితే 13 వేలు అబ్బాయి పుడితే 12 లేవు గ్యాస్ కి 1000 కట్టించుకుంటూనారు అని మహిళలకు ఎవరికి కూడా న్యాయం జరగటం లేదు అని మహిళలను కోటీశ్వరలను చేస్తానని మోసం చేసారు అని అన్నారు . బీద ప్రజలకు చీరలు ఇవ్వాలేని ప్రభుత్వం కోటీశ్వరలను ఏలా చేస్తుంది అని అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బిసిలు అమాయకులు కాదు అని రాష్ట్రంలో 56 శాతం ఉన్న బిసిలు తిరగబడెతే ఏం జరుగుతుందో ప్రభుత్వం తెలుసుకోవాలి. అని అన్నారు .

## నేడు చలో కలెక్టరేట్

- టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టరెట్ వద్ద జర్నలిస్టుల ధర్నా
- జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పిలుపు



**కొత్తగూడెం,డిసెంబర్ 27 (ప్రజాజ్యోతి ):**ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27 అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని రాష్ట్ర పిలుపులో భా గంగా నేడు చలో కలెక్టరేట్ కు జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం జీఓను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒక వేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు.రేపు జరిగే కలెక్టరేట్ ముందు ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న యూ నియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డెస్క్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్ లు, ఫోటో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలనీ జిల్లా అధ్యక్షులు ( టియుడబ్ల్యూజే హెచ్–143 )టీజెఫ్) కల్లోజీ శ్రీనివాస్ కోరారు.

## గంజాయి మత్తులో ఇళ్ల మధ్య యువకుని వీరంగం

- అదుపులోకి తీసుకున్న పోలీసులు



**భద్రాచలం, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :**భద్రాచలంలోని కేసీఆర్ కాలనీలో శుక్రవారం ఇంటి.నెం.19 వద్ద ఓ యువకుడు గంజాయి సేవించి చుట్టు పక్కల వారిని కత్తితో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేశాడు. అలాగే ఇళ్ల వద్ద బయట ఉన్న సామాగ్రిని సైతం ధ్వంసం చేస్తూ హల్‌చల్ చేయడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు వచ్చి ఆ యువకుడిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పట్టణంలో గంజాయిమత్తు సంఘటనలు తరచూ ఇటీవల కాలంలో చోటు చేసుకుంటున్నాయి. తాజాగా మరోసంఘటన వెలుగులోకి వచ్చింది.

# ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ డైరెక్టర్లు





**కొత్తగూడెం సింగరేణి, డిసెంబర్ 26 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని, వికే కోల్ మైన్స్ లను సంబంధిత అధికారులు, విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న, డైరెక్టర్ ( ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు పర్యటించి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా వారు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖని ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పద్మావతి ఖని ఏజెంట్ రామ్ భరోస్ మహాతో, మేనేజర్ ఎం.వి.ఎన్ శ్యామ్ ప్రసాద్ తో మైన్ బొగ్గు ఉత్పత్తి రవాణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో కలిసి బొగ్గు ఉత్పత్తి జరిగే అండర్ గ్రౌండ్ లో దిగి పనులను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తిని రోజుకి వెయ్యి టన్నులు ఉత్పత్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు ఏజెంట్ మేనేజర్లకు ఆదేశించారు. అనంతరం వారు వీకే కోల్ మెన్స్ కు వెళ్ళి వ్యూ పాయింట్ నుండి ఓబీ ( మట్టి తొలగింపు) పనులను వీక్షించి త్వరితగతిన మట్టి తొలగింపు పనులను పూర్తి చేసి బొగ్గు ఉత్పత్తిని చేయాలని సంబంధిత అధికారులకు వారు ఆదేశించారు. అనంతరం వారు జిఎం కార్యాలయంలో వివిధ విభాగాల అధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించుటకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మెరుగైన బొగ్గు ఉత్పత్తిని ఉత్పత్తి చేయుటకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు.అలాగే రోజు వారి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేంరాజుని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థ్యం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా పరిశీలించారు, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహాతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్ శ్యాంప్రసాద్, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు

## సీపీఐ దశాబ్ది ఉత్సవాల నిర్వహణ



**భద్రాచలం, డిసెంబర్ 26,ప్రజాజ్యోతి :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భద్రాచలం డివిజన్ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆవిర్భవించి 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ భద్రాచలం పట్టణ సీనియర్ నాయకులు వాతాడి దుర్గారావు గారు సిపిఐ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో కార్మికులకు కర్షకులకు అన్ని వర్గాల ప్రజలకు ఈ వందలలో అనేక పోరాటాలు నిర్వహించడమే కాకుండా దేశంలో ప్రజల కోసం ఉద్యమాల పోరాటాలు నిర్వహించి అనేక హక్కులను చట్టాలను .సాధించిందని అన్నారు. సిపిఐ పందేళ్ళ ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహిస్తున్నారని ఇదే ఉత్సాహంతో ప్రజల సమస్యలపై అనేక ఉద్యమాలు పోరాటాలు చేయడానికి ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఈ వందల లో కొన్ని లక్షల ఎకరాల భూములను ఆదివాసులకు పాద ప్రజలకు పంచిన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందని అన్నారు. పేద ప్రజల కోసం కార్మికుల కోసం అనేక చట్టాలు తీసుకురావడంలో సిపిఐ పాత్ర కీలకమైందని అన్నారు. భద్రాచలం డివిజన్లో పేద ప్రజల కోసం అనేక ఉద్యమాల భూ పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ కి ఉందన్నారు. అనంతరం సిపిఐ వందేళ్ళ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులు అందరూ ఆనందంగా సంతోషాలతో వందల వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు మా రెడ్డి శివాజీ ,నాయుడు ,వెంకటేశ్వర్లు ,భాస్కరరావు ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు సాధన పల్లి సతీష్ ,శ్రీనివాస్ ,శోభన్, ఉమాదేవి ,కుమారి ,వెంకటమ్మ సాయి, భాస్కర్ ,సతీష్ , శంకర, సిపిఐ వార్డు మెంబర్ తుర్రం మహేష్ ఏడుకొండలు ,బాబు ఈ వందేళ్ల వేడుకల్లో పాల్గొన్న జరిగింది.

## వంగవీటి కుల మతాలకు అతీతుడు

- దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల గుండెల్లో ఉన్నారు
- పేద ప్రజలకు అండగా నిలిచిన ప్రజా నాయకుడు...
- కురిసెట్టి నాగబాబు నాయుడు...మున్నూరుకాపు మండల అధ్యక్షుడు

**అశ్వారావుపేట, డిసెంబర్ 26, ప్రజాజ్యోతి:** వంగవీటి మోహనరంగా కుల,మతాలకుఅతీతుడని బడుగు బలహీన వర్గాల కోసమే ఆయన నిరంతరం పనిచేశారని, దశాబ్దాలుగా వారి గుండెల్లో కొలువుతీరారని మున్నూరుకాపు మండల అధ్యక్షుడు కురిసెట్టి నాగబాబు నాయుడు అన్నారు. వంగవీటి మోహన్ రంగా వర్ధంతి సందర్భంగా శుక్రవారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని వృద్ధులకు అమ్మ సేవాసదనంలో అన్నదానం నిర్వహించారు.నాగబాబు నాయుడు మాట్లాడుతూ రాజకీయంగా అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్న కష్టం ఎక్కడుంటే అక్కడ రంగా ఉండేవారని ఒక నాయకుడు భౌతికంగా దూరమై ఇన్ని సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా స్ఫూర్తిని ఇస్తున్నారంటే ఆయనను ప్రజలు ఎంతలా గుండెల్లో పెట్టుకున్నారో తెలు స్తుందన్నారు. బడుగు బలహీన రంగాల సంక్షేమమే ధ్యేయంగా ఆయన జీవించారని, భవిష్యత్తులోనూ రంగ ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉపాధ్యాయ సూర్యప్రకాశరావు, మండల అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, కట్టా శ్రీనివాసరావు, తాడేపల్లి రవి, బండారు శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ నరాల శ్రీనివాసరావు, మద్దాల నాగేశ్వరరావు, చిన్నంశెట్టి సుబ్బారావు, బండి సురేష్, కోరసిక రామకృష్ణ, రాంబాబు, పసుపులేటి ఫణీంద్ర, తిరునాటి సంజయ్, వనమాల గోపాలకృష్ణ, రఘురామ్, సత్తిబాబు, రాజశేఖర్, పసుపులేటి నరేష్, దామెర అయ్యప్ప, నరాల శంకర్, బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.

